కర్నూలు | నంద్యాల వార్త

20 ఆగస్టు 2022 శనివారం పేజీలు 4

ప్రజలు కృష్ణ తత్వాన్ని అలవర్చుకోవాలి - టీజీ వెంకటేష్

కర్నూలు, ఆగస్టు 19, ప్రభాతవార్త : ప్రజలు కృష్ణ తత్వాన్ని అలవర్చుకొని సన్మార్గంలో పయనించాలని మాజీ రాజ్యసభ సబ్యులు టీజీ వెంకటేష్ అన్నారు . శ్రీకృష్ణ జన్మాష్టమిని పుర స్కరించుకుని స్థానిక ఇస్కాన్ టెంపుల్ నందు ప్రత్యేక పూజలను టీజీ వెంకటేష్ దంపతులు నిర్వహించారు . ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ మహాభారతంలో అర్జునునికి సరైన మార్గం నిర్దేశం చేసి కురుక్షేత్రాన్ని విజయవంతం చేసిన ఘనత శ్రీకృష్ణదేనని అన్నారు. భగవద్గీత లో శ్రీకృష్ణుడు ఉపదేశించిన ప్రతి అంశం, ప్రతి ఒక్క మనిషి ఆచరించదగినదని ఆయన అన్నారు. కాలాలు మారినప్పటికీ భవద్గీత కానీ, శ్రీకృష్ణ తత్వం కానీ తన ప్రబువాన్ని కోల్పోక పోగా మరింతగా జనాదరణ పొందుతుందని టీజీ వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ సేవాసమితి సబ్యులు పాల్గొన్నారు.

దేశానికి ఆదర్శం ఆంధ్రప్రదేశ్

- ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి

అభివృద్ధి పనులకు శంఖస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

నంద్యాల రూరల్, ఆగష్టు 19, ప్రభాతవార్త ఃదేశంఓ ఎక్కడ లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్నివిధాల ఆదర్శంగా రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీర్చిదిద్దుతున్నారని నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తపల్లె మజరా గ్రామపంచాయితీ అబాండం తాండలో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ప్రభుత్వ పథకాలు ఎక్కడ అవకతవకలు లేకుండా ప్రజలకు అందేవిధంగా కృషిచేయడం జరుగుతుందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలు పట్టణాలకు రాకుండా అక్కడే పరిష్కరించేదిశగా సచివాలయ వ్యవస్థ ను ఏర్పాటు చేశారన్నారు. ప్రజలు కూడ వైసీపీ ప్రభుత్వ పథకాల ద్వారా సం తోషంగా ఉన్నారని 2024 ఎన్నికల్లో మళ్లి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని నంద్యాల్లో వైసీపీ జెండా ఎగురవేస్తామని తెలిపారు. ఈకార్యక్ర మంలో వైసీపీ నాయకులు బాలవెంకటరెడ్డి, దేశం సుధాకర్‌రెడ్డి, ఎంపిడిఓ భాస్కర్, ఇఓఆర్డీ మహిందర్‌రెడ్డి, వైస్ చైర మ్మన్లు పాంషావలి, గంగిశెట్టి శ్రీధర్, పిఆర్ఎఇ శివశంకర్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సెల్ఫీ అటెండెన్సు..
గురువులకు న్యూసెన్సు..



సర్వర్ సక్రమంగా ఉండదు..ఇలాంటి పరిస్థితిల్లో సమయానికి ఉపాధ్యాయులు బడికి వెళ్లినా ఇన్ టైమ్‌లో ఆన్‌లైన్ అటెండెన్సు, ముఖ ఆధారిత అటెండెన్సు వేయడం ఎలా సాధ్యమవుతుందన్న పరిస్థితులు తలెత్తుతున్నాయి.. ఉపాధ్యాయులు సక్రమంగా సమయపాలన ప్రకారం పని చేయాలన్న సూచనను వారు నుండి అభ్యంతరం రాలేదు..కానీ అందుకు అవసరమైన పరిస్థితులు లేకుండా పోవడం, సాంకేతికంగా ఇబ్బందులు ఎదురు కావడం పట్ల ఉపాధ్యాయుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది"..జిల్లాలో ఉన్న లక్షలాది ఉపాధ్యాయులు వారి అటెండెన్సుతో పాటు విద్యార్థుల అటెండెన్సును వేయాలంటే ఒకవైపు లాగిన్ సమస్యలు, రిజిస్ట్రేషన్ సమస్యలు, మరోవైపు సర్వర్ సమస్యలు, నెట్‌వర్కు సమస్యలు అంతరా యంగా మారాయి.. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో సకాలంలో హాజరు ఎలా సాధ్యమన్నది పునరాలోచించాల్సిన ప్రశ్నగా మారింది. బదులున్న ప్రతి చోటా ఇలాంటి సమస్య లేకుండా నెట్‌వర్కు సామర్థ్యం బాగా ఉండేటట్లు చేయగలిగితే అప్పుడు ఇలాంటి సమస్యలు తలెత్తవు.. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించక పోయినా ఒక సమస్యకు పది సమస్యలు తోడైనట్టుగా గోచరిస్తున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.. ఉపాధ్యాయుల ముఖ ఆధారిత(సెల్ఫీ) అటెండెన్సుకు భయపడాల్సిన అవసరం లేదని కాకపోతే స్కూలుకు వెళ్లిన ఉపాధ్యాయుడు మనసంతా ఇన్‌టైంలో హాజరు వేస్తామా లేదా అన్న ఆందోళనతో చేతిలో సెల్‌ఫోన్ పట్టుకుని టెన్షన్‌కు గురయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని కొందరు ఉపాధ్యాయులు చెప్పుకొస్తున్నారు.. సెల్ఫీ హాజరు వేసేందుకు సెల్‌ను చేతిలో పట్టుకుని నెట్‌వర్కు కోసం విద్యార్థుల ముందర అటు ఇటు తిరగడం ఆందోళనకు గురికావడం లాంటి పరిస్థితులు ఇబ్బందికరంగా మారినట్లు చెప్పుకోవచ్చు.. మొదటి పిరియడ్ అంతా చదువు చెప్పలేక, అటెండెన్సు వేయలేక మానసిక క్షోభకు ఉపాధ్యాయులు గురయ్యే పరిస్థితులు ఏర్పడాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.. ఉపాధ్యాయుల అటెండెన్సుకు విద్యార్థుల అటెండెన్సుకు ప్రయత్నం చేస్తూనే బాత్ రూంల ఫోటోలు తీయాలి.. గోరుముద్దలో డైలీ అటెండెన్సులో అన్ని తరగతుల విద్యార్థుల హాజరు సబ్మిట్ చేయాలి.. ఈ క్రమంలో ఏ ఒక్క యాప్ మొరాయించినా ఉపాధ్యాయులకు దీనిపైనే టెన్షన్ తప్పడం లేదు..

- నెట్‌వర్క్ పనిచేయకుంటే ఎలా..
- గ్రామాల్లో సకాలంలో హాజరు కాకుంటే ఎలా..
- చేతిలో సెల్‌ఫోన్‌తో అటు ఇటు తిరగాల్సిన పరిస్థితి..
- హాజరు పడకపోతే సీఎల్..
- మరీ ఎండీఎం మాటేమిటి..
- ప్రభుత్వ వైఖరిపై ఉపాధ్యాయుల అసహనం..

"ఉపాధ్యాయులుగా విధి నిర్వహణ నిక్కచ్చిగా సమయపాలన సక్రమంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం వారికి పాఠశాల సమయం దాటకుండానే సెల్ఫీ తీసి పంపాలన్న ఆదేశాలు గురువులకు పెద్ద న్యూసెన్సుగా మారాయి..ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం ఎలాంటిదైనా ఇప్పటికే ఉపాధ్యాయులకు పలు రకాల అదనపు బాధ్యతలు పెట్టారు.. వీటికి తోడు ఇప్పుడు ఆన్‌లైన్ అటెండెన్సు, సెల్ఫీ తీసి పంపడం లాంటి ఆదేశాలు రావడం మరింత వత్తడికి లోనయ్యే పరిస్థితి కనిపిస్తోంది.. గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్కు పక్రమంగా పనిచేయదు..

కోసిగి, ఆగస్టు 19, ప్రభాతవార్త

వచ్చే ఏడాది మెడికల్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

- రూ.480 కోట్లతో అధునిక మెడికల్ కళాశాల



మెడికల్ కళాశాల నిర్మాణపనులను పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మెడికల్ కళాశాల ప్లాన్‌ను పరిశీలిస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు

నంద్యాల, ఆగష్టు 19, ప్రభాతవార్తఃరాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత నూతనంగా ఐదు మెడికల్ కళాశాలకు అనుమతులు మంజూరు చేసింది. అందులో నూతనంగా ఏర్పడిన నంద్యాల జిల్లాకు ఒక మెడికల్ కళాశా లను మంజూరుచేస్తు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మో హన్‌రెడ్డి అదేశాలు జారీచేశారు. ఈమేరకు మెడికల్ కళా శాల భవనాల నిర్మాణ పనులను శుక్రవారం ఆర్థికశామంత్రి బుగ్గనరాజేంద్రనాథ్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మనందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, రాష్ట్ర ఆరోగ్యశాఖ వైద్య ప్రిన్సిపల్ సె క్రటరీ కృష్ణబాబు, కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి భవన నిర్మాణ పనులు పరిశీలించారు. ఈసందర్భంగా వారుమా ట్లాడుతూ భవన నిర్మాణంలో నాణ్యత లోపించకుండా నిర్మించాలని కొన్ని సంవత్సరాల పాటు ఈభవనం పేద ప్రజలకు ఉపయోగపడేవిధంగా నిర్మాణాలుండాలని అదేశించారు. నంద్యాల ప్రభుత్వాసుపత్రికి అనుబంధంగా ఈమెడికల్ కళాశాల ఉంటుందన్నారు. ఈమెడికల్ కళాశాల ఏర్పాటు మూలంగా జిల్లాలోని అన్నిమూలల నుంచి వచ్చే రోగులకు అనుసంధానంగా ఈకళాశాల ఉంటుందనా న్నరు. కళాశాల ఏర్పాటుతో అదనంగా 150 మంది ప్రత్యేక డాక్టర్లు ప్రతిసంవత న్నరానికి ఎంబిబిఎస్ చదువుతూ బయటకు వస్తారని వీరంత ప్రజలకు సేవచేసేందుకు ఉపయోగపడతారని వారు తెలిపారు. కళాశాల ఏర్పాటతో రాయలసీమలోని నంద్యాల జిల్లా ఒకప్రత్యేకంగా ఏర్పడి అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. కార ్యక్రమంలో ఎండి మురళీదర్‌రెడ్డి, డిసిఎస్‌హెచ్ఓ జప్రూల్లా, డిఎంఅండ్‌హెచ్ఓ వెంకటనారాయణ, సూపరింటెండెంట్ శేషారత్నం తదితర అధికారుు పాల్గొన్నారు.

కేసు రాజీకావాలంటు
భార్య చేయి విరిచిన భర్త

గోనెగండ్ల ఆగస్టు 19 ప్రభాతవార్త : భర్త, తన పై భార్య పెట్టిన కేసు రాజీ కావాలంటు భర్యను కోరగా భార్య నిరకరించడంతో భర్యను కొట్టి చేయి విరిచినట్లు ఎస్ఐ మోహన్ కిశోర్ రెడ్డి తెలిపారు.పోలీసులు అందించిన సామాచారం మేరకు మండల పరిధిలోని బి అగ్రహారం గ్రామంలో కనకరాజు,హండ్రీ బేబిలకు గత కొన్నెళ్ల క్రితం వివాహం జరిగింది.అయితే వీరి మద్య తరచుగా గొడవలు జరిగేవి. దీంతో కొన్ని మాసాల క్రితం ఇరువురి మద్య గొడవ తీవ్రస్థాయితో జరగటంతో భార్య బేబి తన భర్త కనకరాజుపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.దీంతో పోలీసులు కనకరాజు పై కేసు నమోదు చేశారు.కనకరాజు భార్యను రాజీ కావాలని కోరాడు.భార్య రాజీ కానని చెప్పడంతో నాలుగురోజులు క్రితం ఇరువురు మద్య గొడవ జరిగింది.ఈ గొడవ లో అగ్రహానికి గురైన కనకరాజు భార్య బేబిని కొట్టి చేయివిరిచేశాడు. బాధితురాలు బేబి ఆసుపత్రిలో చికిత్స పొంది శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది.బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

వైభవంగా వరలక్ష్మీ వ్రతం

మహానంది, ఆగష్టు 19, ప్రభాతవార్తఃప్రముఖ శైవక్షేత్రమైన మహా నంది క్షేత్రంలో సామూహిక వరలక్ష్మీవ్రతం ఆలయ చైర్మన్ మహే శ్వర్‌రెడ్డి, ఆలయ ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి అధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ముందుగా మహానందిలోని ఈశ్వర్‌నగర్‌వద్ద ఉన్న చెంచుల గూడెంకు వెళ్లి అక్కడున్న చెంచుమహిళలను వేదపండితులు, ప్రధాన అర్చకులు మంగలవాయిద్యాల నడుమ అలయానికి తీసుకువచ్చారు. అనంతరం అభిషేకమండపం నందు గణపతిపూజ, పితార్చన, వరలక్ష్మీ, షోడసోపాచారపూజ, తోరణపూజ, వర్ధకత్రవణం చేసి తదుపరి మహిళలు తోరణాలు కట్టుకున్నారు.పూజ అనంతరం వరలక్ష్మీ అమ్మవారిని కోనేరులో కలిపారు. అనంతరం దాతలు నటరాజ్, జ్యోత్స్నయి దంపతులు పూజకార్యక్రమంలో పొల్గొన్నవారికి ప్రసాదాలు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

నగరంలో అర్ధరాత్రి నాకా బందీ

■ ఆకస్మిక తనిఖీలు చేపట్టిన జిల్లా ఎస్పీ కౌశల్

కర్నూలు, ఆగస్టు 19, ప్రభాతవార్త : గురువారం అర్ధరాత్రి నగరంలోని పలు పోలీసు స్టేషన్ల పరిధులలో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ నాకా బందీ నిర్వహించి , అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా రహదారులపై తిరుగుతున్న పలువురి వాహనాలను ఆకస్మికంగా ఆపి తనిఖీ చేయించారు. కర్నూలు నాలగవ పట్టణ పోలీసుస్టేషన్ , కర్నూలు రెండవ పట్టణ పోలీసుస్టేషన్ , కర్నూలు ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ , కర్నూలు మూడవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధులలోని కృష్ణా నగర్ , గుత్తి పెట్రోల్ బంక్, ఆర్ ఎస్ రోడ్డు, రైల్వే స్టేషన్, బంగారు పేట, కల్లూరు దర్వాజ , గణేష్ నగర్, జోహారాపురం, బుధవార పేట, వినాయక్ ఘాట్, సి.క్యాంపు లలో జిల్లా ఎస్పీ ఆకస్మికంగా పర్యటించి తనిఖీలు నిర్వహించారు. నేరాల నివారణకు రాత్రి వూట గస్తీ విధుల్లో అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులను తనిఖీలు చేయాలన్నారు. రాత్రి గస్తీని ముమ్మరం చేయాలన్నారు. రాత్రి గస్తీలు సక్రమంగా నిర్వహిస్తే దింగతనాలను అరికట్టవచ్చని సూచించారు. విధి నిర్వహణలో సిబ్బంది

క్రమశిక్షణతో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. జిల్లా ఎస్పీతో పాటు కర్నూలు పట్టణ డిఎస్పీ మహేష్, సిసియస్ డిఎస్పీ శ్రీనివాసులు, స్పెషల్ బ్రాంచ్ సిఐ ప్రసాద్, కర్నూలు నాలగవ పట్టణ సిఐ శంకరయ్య, కర్నూలు త్రీ టౌన్ సిఐ తబ్రేజ్ , ఫోర్త్ టౌన్ ఎస్సై రామయ్య, కర్నూలు టు టౌన్ ఎస్సై ఖాన్ ఉన్నారు.

కృష్ణం వందే జగద్గురుమ్..

- వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు..

కోసిగి, ఆగస్టు 19, ప్రభాతవార్త : "వసుదేవసుతం దేవం కసచాణుర మర్ధనం.. దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుమ్" అంటూ శ్రీకృష్ణుడి జన్మదినమైన కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం కోసిగిలో వైభవంగా నిర్వహించారు. స్థానిక చౌడేశ్వరీ ఇంగ్లీషు మీడియం, వివేకనంద పబ్లిక్ పాఠశాలలో, గీత మందిరంలో నిర్వహకులు విద్యార్థుల మధ్య ఈ వేడుకలను నిర్వహించారు. ముందుగా ఊయలలు కట్టి అందులో శ్రీకృష్ణ విగ్రహాల్ని పడుకోబెట్టి ఊపుతూ రకరకాల పాటలు, కీర్తనలు చిన్న పిల్లలచే పాడించారు. అంతేకాక చిన్ని కృష్ణుడి వేషంను పిల్లలచే వేయించి ఎత్తుగా ఉండే ఉట్టిని కొట్టేందుకు పిల్లలచే వేడుకను చేపట్టారు. అలాగే గీతా మందిరంలో ఉన్న శ్రీకృష్ణుడి విగ్రహంకు ప్రత్యేక పూజలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. భగవానుడు సామాన్య జనుల మధ్య సామాన్య మానవుడిగా రూపంలో జన్మించి నివురు గప్పిన నిప్పులా దినదినాభివృద్ధి చెందుతూ ధర్మానికి ఆటంకం కలిగించే శక్తులను తనలో ఉన్న మధ్యాహ్న సూర్యకాంతితో మండించే శక్తిలా, ఆ దుష్ట శక్తులను నశింపచేస్తూ సామాన్య జనులకు ఊరట కలిగిస్తూ మానవులందరు తిరిగి ఎలా కలసి మెలసి జీవించాలోనని ఈ కృష్ణాష్టమి తెలియజేస్తుందని పూజరులు తెలియ జేసారు. అంతేకాక శ్రీకృష్ణున్ని జన్మవృత్తాంత విశేషాల ను, పరమ భాగవతోత్తములు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహకులు డిసీ,నారయణ, కృష్ణమూర్తి, సభ్యులు మురళీకృష్ణ, ఆదిశేషులు, వెంకోబ, సిబ్బంది వీరేష్, గోపాల్, పర్వీన్, విశాల, తదితరులు పాల్గొన్నారు..

ప్రతిరైతు పంటనమోదు తప్పనిసరిగా చేసుకోవాలి : ఎమ్మెల్యే శ్రీదేవి

పత్తిపంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీదేవి

పత్తికొండ,ఆగస్టు 19,ప్రభాతవార్త : ప్రతిరైతు పంట నమోదును తప్పనిసరిగా చేసుకోవాలని నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. శుక్రవారం పట్టణంలోని రైతుభరోసా కేంద్రంలో పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. అలాగే రైతుల పొలాలను సందర్శించి పంటనమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ సిబ్బంది ప్రతిఒక్క రైతుకి పంట నమోదు మరియు వారి యొక్క వివరాలను ప్రతిఒక్క రైతాంగానికి తెలిసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనితో పాటు ప్రతిగ్రామంలో ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతిఒక్కరిని వారి సాగువివరాలు పంటనమోదులో ఉండేవిధంగా ఏ ఒక్కరైతు నష్టపోకుండ జాగ్రత్తగా చూసుకోవాలని ఆదేశించడం జరిగింది. పంటనమోదు చేయిస్తే పంటలభీమా,మద్దతు ధర,పంట నష్ట పరిహారం తదితర పథకాలకు అర్హులవుతారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి ఆద్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాస్,వ్యవసాయ సలహామండలి చైర్మన్ గాంధీరెడ్డి, దూదేకొండ సర్పంచ్ రెహమాన్,పందికోన ఎంపిటిసి రవి,మండల వ్యవసాయ సలహామండి సభ్యులు నాగరాజు ,రైతుభరోసా సిబ్బంది శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

జొహరాపురంలో పిచ్చికుక్క స్వైర విహారం

- కుక్క కరిస్తే మందులేదు

- భాదితులు ఆగ్రహం

పిచ్చికుక్క దాడిలో గాయపడిన విద్యార్థులు వినయ్,మహేష్

ఆస్పరి,ఆగస్టు 19,ప్రభాతవార్త : మండల పరిధిలోని జొహరాపురం గ్రామంలో శుక్రవారం పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. పిచ్చికుక్క దాడిలో నాలుగో తరగతి చదువుతున్న వినయ్, మహేష్ అనే విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. మరో మహిళ గాయపడింది. కృష్ణాష్టమి సంద ర్భంగా పాఠశాలలకు సెలవు ఉండడంతో విద్యా ర్థులు ఇంటి దగ్గరే ఆడుకుంటున్న సందర్భంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. వినయ్,మహేష్ కుటుంబ సభ్యులు ఆస్పరి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా పిచ్చికుక్క కాటుకు మందులేకపోవడంతో స్టాఫ్ నర్సులు ప్రథమ చికిత్స చేశారు. మెరుగైన చికిత్స కోసం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో ఆ గ్రామంలోని ప్రజలు అలాగే స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పిచ్చికుక్కకాటుకు మందులు లేవని అక్కడ విధులు నిర్వహిస్తున్న నర్సులు తెలపడంతో భాదితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసేదేమీలేక విద్యార్థులు మహేష్,వినయ్‌లను వారి కుటుంబ సభ్యులు ఆటోలో ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. గర్భిణి మహిళల కాన్పులలో జిల్లాలోనే మూడో స్థానంలో ఉన్న ఆస్పరి ఆరోగ్య కేంద్రంలో కుక్కకాటుకు మందుకొరత ఏర్పడటం చాలా దారుణమని, మండలంలో 33గ్రామాలతో పాటు ఆలూరు, పత్తికొండ తదితర ప్రాంతాల నుండి ఆరోగ్య కేంద్రానికి గర్భిణి మహిళలు, రోగులు నిత్యం వస్తుంటారని,జిల్లా ఆరోగ్య అధికారులు స్పందించి పిచ్చి కుక్కకాటుకు మందులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంచాలని విద్యార్థి,ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

సెల్ఫీ అటెండెన్సు..
గురువులకు న్యూసెన్సు..

(మొదటి పేజీ తరువాయి) :
ఫేస్ రికగ్నేషన్(ముఖం గుర్తింపు)లో పలు ఇబ్బందులు: ఒక ఉపాధ్యాయుడు నిర్ణీత సమయంలో పాఠశాలకు వచ్చినా ఆ సమయంలో నెట్‌వర్కు సరిగ్గా పనిచేయకపోతే ఇందుకు ఎవరు బాధ్యత తీసుకోవాలి.. ప్రధానంగా సింగల్ స్కూల్ ఉపాధ్యాయులు పనిచేసే చోట, ఇద్దరు ఉపాధ్యాయుల్లో ఒకరు సీఎల్ పెట్టి మరో ఉపాధ్యాయుడు నిర్ణీత సమయంలో అటెండెన్సు వేయకపోతే ఆరోజు సీఎల్ అంటున్నారు.. ఆ ఉపాధ్యాయునికి ఆ రోజు సీఎల్ మార్కు పడిపోయింది కాబట్టి ఆ రోజు పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఎవరు చూడాలి.. ఎవరు అటెండెన్సు వేయాలి.. పాఠశాల బాధ్యత ఎవరిది.. ఇలాంటి ప్రశ్నలెన్నో ఎదురవుతున్నాయి.. ఎక్కడో ఒకటి రెండు చోట్ల సమస్య ఉంటే అందరిని ఒకే గాటికి కట్టేసి ఇలాంటి ఆదేశాలు చేయడం వల్ల ఉపాధ్యాయుల్లో ఒక్కింత ఆందోళన వ్యక్తమవుతోంది..గతంలో బయోమెట్రిక్ పెట్టి వేలిముద్రతో హాజరు వేయాలనేవారు..కానీ ఇప్పుడు అదికాస్తా ముఖ ముద్రతో ఎలా సాధ్యమవుతోందో.. నెట్‌వర్కు విషయంలో ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే..

మహానందీశ్వరుని సన్నిధిలో ఎంపీపీ పూజలు

మహానంది, ఆగస్టు 19, ప్రభాతవార్తః ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రంలో మహానంది ఎంపీపీ దర్శనార్థం వచ్చారు. ఆలయ ఇఒ సా్వగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలంకార మండపంలో వేదపండితుల ఆశీర్వచనం, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఎంపీపీ నిత్యాన్నదాన పథకానికి రూ.10116లు ఇఒకు అందజేశారు. ఆమె వెంట కందుల భూపాల్‌రెడ్డి తదితరులున్నారు.

పాత పెన్షన్ అమలు చేయాలి

ఆలూరు,ఆగస్టు 19,ప్రభాతవార్త : సిపిఎస్ రద్దు చేసి వెంటనే ప్రభుత్వం పాత పెన్షన్ అమలు చేయాలని ఎస్‌టియు రాష్ట్ర నాయకులు బంటనహాలు నాగరాజు,మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఉరుకుందు,నాగరాజులు అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని ఆత్మకూరు నుండి స్మృతివనం వరకు పాదయాత్ర చేస్తున్న సిపిఎస్ ఉద్యోగులను పాదయాత్ర చేయకుండ పాతపెన్షన్‌కై పాదయాత్ర కార్యక్రమాన్ని నిలుపుదల చేసి ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌లో సిపిఎస్ ఉద్యోగులను అరెస్టు చేయడాన్ని, ప్రభుత్వ చర్యలను ఎస్‌టియు తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అలాగే ప్రజాస్వామ్య బద్దంగా శాంతియుతంగా చేస్తున్న పాదయాత్రను అడ్డుకోవడం గొంతునొక్కే చర్య అని,ప్రజాస్వామ్య దేశంలో వాక్ స్వతంత్ర్యం కూడ తీసివేయడం దుర్మార్గమైన చర్య అని ఎస్‌టియు తీవ్రంగా ఖండించింది. రాబోయే కాలంలో సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు కోసం మరింత ఉధృతంగా ఉద్యమాలు చేస్తామని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలి

ఆస్పరి,ఆగస్టు 19,ప్రభాతవార్త : రాజస్థాన్‌లో కుండలో నీరు తాగాడని దళిత విద్యార్థిని కొట్టి చంపేసిన ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వినర్ రాకేష్,మండల నాయకులు సుదర్శన్,బాలరాజు,నెట్టేకల్లు,మూలింటి చంద్రశేఖర్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కూరగాయల మార్కెట్‌లో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 75సంవత్సరాల ఆజాదీకా అమృత్ మహోత్సవాలు దేశమంతా జరుగుతున్న వేళ రాజస్థాన్ రాష్ట్రంలో జలోర్ జిల్లాలోని సురానా గ్రామానికి చెందిన 3వ తరగతి చదువుతున్న ఇంద్రకుమార్ మెగ్వాల్ కుల రక్కసికి బలైపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. కుండలోని మంచినీరు తాగినందుకు ఉపాధ్యాయుడు చైలొసింగ్ విద్యార్థిపై విచక్షణారహితంగా దాడి చేయడంతో మూడువారాలు మృత్యువుతో పోరాడి అశువులు బాశాడని తెలిపారు. విద్యార్థిని హత్య చేసిన చైల్ సింగ్‌ను కఠినంగా శిక్షించాలని,ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదేవిధంగా కొనసాగితే దేశవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ నెల 22న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పలు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పరుశురాముడు,రంగన్న,పులికొండ,వీరేష్,మహానంది,ఈరన్న,రామాంజనేయులు,మధు,హనుమన్న,మారెప్ప,మల్లేష్‌లు పాల్గొన్నారు.

నాయకులను అవమానపరిచిన కమిషనర్‌పై రాజద్రోహం కేసు పెట్టాలి

కర్నూలు ముస్సిపాలిటి, ఆగస్టు 19, ప్రభాతవార్తః జాతీయ ఉద్య మంలో కీలకపాత్ర వహించిన జాతిపిత మహాత్మగాంధీ, రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహేబ్ అంబేద్కర్‌లను అవమానించిన కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్‌పై రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ప్రజాసంఘాలు, లౌకికపార్టీ ఐక్యవేదిక నాయకులు ఫిర్యాదు చేశారు. శుక్రవారం ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు ఎండి ఆనంద్‌బాబు, ఇరిగినేని పుల్లారెడ్డి, సోగరాజు మునయ్యలు మాట్లాడుతూ ఊరంతా రోడ్లకు, కరెంట్ పోల్స్‌కు కలర్ లైట్లు వేయించినా నగరపాలక సంస్థ కమిషనర్‌కు నగర నడిబొడ్డున జిల్లా పరిషత్ వద్ద పెట్టిన మహాత్మగాంధీ విగ్రహం ముందు కనీసం శుభ్రం చేయించాలని కూడ తెలియదా అని వారు యద్దేవా చేశారు. మరోవైపు పాతబస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం కనబడకుండా బ్యానర్ కట్టించారన్నారు. గాంధీ, నెహ్రూ, అంబేద్కర్ ఫోటోలు ఉండాల్సిన స్థానంలో సావర్కర్, గోల్‌వాల్కర్ ఫోటోలతో ప్లేక్సీలు వేయించి రాజ్‌విహార్ సెంటర్‌లో కట్టించారన్నారు. ఈవిధంగా అంబేద్కర్, మహాత్మగాంధీలను అవమానపరిచిన కమిషనర్ బార్గవ్‌తేజపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసుతో పాటు రాజద్రోహం కేసు నమోదుచేయాలని వారు ఫిర్యాదుచేశారు. కార్యక్రమంలో ఎస్ఎ నుబాన్, ఎన్‌కె జయన్న,భాస్కర్, పిఎస్ రాధకృష్ణ, కె శ్రీనివాసులు, బి వెంకటేశ్వర్లు, చిగురు శేఖర్, గోపాల్, రాముడు, రామన్న, నాగరాజు,అబ్దుల్లా, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

సిహెచ్ఓగా హోదాను కల్పించినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

నంద్యాల రూరల్, ఆగస్టు 19, ప్రభాతవార్తః రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన వైయస్ఆర్ గ్రామీణ ఆరోగ్యకేంద్రాల ద్వారా గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడానికి ప్రతిగ్రామీణ ఆరోగ్యకేంద్రాల్లో బిఎస్సి నర్సింగ్ చదివి కమ్యూనిటి హెల్త్‌లో ట్రైనింగ్ పొందిన ఉన్నత విద్యావంతులను ప్రజల ఆరోగ్యఅవసరాలు తీర్చిదానికి 2019లో నియమించడం జరిగింది. రా ష్ట్ర ప్రభుత్వం ఎం ఎల్‌హెచ్‌పిలను కమ్యూనిటీ హెల్త్ అఫీసర్ అనే హోదాను కల్పించి నందుకు గాను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలి పినట్లు కమ్యూనిటి హెల్త్ అసిసోయేషన్ అఫీసర్ ప్రసిడెంట్ సుజాత, మహమ్మద్ బాష, విజయ తదితరులు అన్నారు. శుక్రవారం వైయస్ ఆర్ విగ్రహం వద్ద ధా న్యవాదాలు తెలి పి కేక్‌ను సిఎం సార్ అంటూ హర్షం వ్యక్తం చేశారు. మల్లేశ్వరీ, గురుప్రసాద్, సౌందర్య, చక్రిధర్, అఖిల్‌శర్మ, స్రవంతి, స్వరూప, సింధూరం తదితరులు పాల్గొన్నారు.

మహాసభల పోస్టర్లు విడుదల

ఆస్పరి,ఆగస్టు 19,ప్రభాతవార్త : ఈ నెల 27,28,29వ తేదీల్లో విశాఖలో నిర్వహించే సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 27వ మహాసభల పోస్టర్లను స్థానిక సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి విరుపాక్షి,పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి,సిపిఐ,హమాలీ సంఘం మండల నాయకుల చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై రైతులు,కార్మిక సమస్యలపై,విద్యార్థి యువజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రంగప్ప, వీరేష్, ఈరన్న,మల్లీ,రామాంజిని,గాదిలింగ,కృష్ణ, మల్లికార్జున,రామయ్య,శివరాజు,వీరశేఖర్,వీరేష్‌లు పాల్గొన్నారు.

సిసిరోడ్డు పరిశీలన

దేవనకొండ,ఆగస్టు 19,ప్రభాతవార్త : మండల కేంద్రమైన దేవనకొండలో మాలవీధిలో జరుగుతున్న సిసి రోడ్డు పనులను శుక్రవారం దేవనకొండ జడ్‌పిటిసి కిట్టు,వైసిపి నాయకులు నీలి రాజశేఖర్,మాజీ ఎంపిటిసి సభ్యులు నర్సారావులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. మండలంలో సిసి రోడ్లు లేని వాడలలో సిసి రోడ్లు వేసేందుకు తనవంతుగా కృషి చేస్తానని జడ్‌పిటిసి పేర్కొన్నారు.

ముందు జాగ్రత్తతో జీవాలు సురక్షితం

జూపాడుబంగ్లా, ఆగస్టు 19, ప్రభాతవార్త : వర్షాకాలంలో గొర్రెలు, మేకలు లేత గడ్డిని తినడం,కలుషితమైన నీటిని తాగడం వల్ల బ్యాక్టిరీయా, వైరస్‌ల ప్రభావంతో రోగాల భారిన పడుతుంటాయని,వాటిని ముందుగా గుర్తించకపోతే జబ్బులు ముదిరి జీవాలు మ ృత్యువాత పడుతుంటాయని, ముందు జాగ్రత్తలు తీసుకుంటే జీవాలను రోగాల బారిన పడకుండా సురక్షితంగా కాపాడుకోవచ్చని పశుసంవర్ధక శాఖ ఎల్ఎస్ఎ రామలక్ష్మి అన్నారు.జూపాడుబంగ్లా మండలంలోని తంగడంచ గ్రామంలో శుక్రవారం సామూహిక నట్టల నివారణ మందు త్రాగించే శిబిరాన్ని సర్పంచ్ ఈదుల ఈశ్వరరెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గొర్రెలకు వివిధ రకాలైన గాలికుంటు వ్యాధి, పిడుదుల నివారణ ఒంటి జబ్బులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు వహించి వాటికి మందులు పంఫిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ వెంకటేశ్వర్లు, గొర్రెల యజమానులు పాల్గొన్నారు.

ఇంటరులోనే కెరియర్ అరంభం లక్ష్యంతో అడుగు వేయండి

కోవెలకుంట్ల,ఆగస్టు 19,ప్రభాతవార్త : పదవ తరగతి పూర్తి అయిన వెంటనే విద్యార్థినీ విద్యార్థుల కెరియర్ అరంభము అవుతుందని ఇందులో లక్ష్యంతో అడుగులు ముందుకు వేయాలనిచైల్డ్ ఫండ్ కోఆర్డినేటరు ఖాదరుబాషా సూచి ంచారు. శుక్రవారము స్థానిక చైల్డుఫండ్ కార్యాలయంలో దత్తత గ్రామాలైన సంజామల, కొత్తపేట, పెద్దకొపెర్ల, ముదిగేడు, వెలగటూరు,అమడాల,సంజామల గ్రామాల నుండి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు కెరియర్‌పై అవగాహణ కార్యక్రమము నిర్వహించారు. ఈసందర్భముగా ఖాదరు బాష, డాక్టరు నాగరాజులు మాట్లాడుతూ విద్యార్థి దశలో ఎన్నో ఆటుపోట్లు ఎదురు అవుతుంటాయని వాటిని అదిక మించి భవిషత్తుపై పునాదులు వేయడానికి ఇంటరు తొలిమెట్టు లాంటిదని చెప్పారు.ఇందులోనే మీరు మంచిగా ఉండాలన్నా చెడిపోవాలనా ్న జరిగేది.అందుకు దీనిని బేస్ అంటారు.భవనమునకు పునాది పటిష్టము ఉంటే అది పదికాలాల పాటు భనుగడ సాగిస్తుందని అలాంటిదే విద్యార్థి జీవితము అందుకు కెరియర్ అరంభములోనే ఒక లక్ష ్యంతో ముందుకుసాగాలని చెప్పారు.

దళితుడిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

కోసిగి, ఆగస్టు 19, ప్రభాతవార్త : రాజస్థాన్ రాష్ట్రంలోని జలార్ జిల్లాలో దళితుడిపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఎంఆర్‌పియస్ మండల కన్వీనర్ చింతకుంట నాగరాజు, కోకన్వీనర్ ప్రకాష్, ఈరన్నలు డిమాండ్ చేసారు.. శుక్రవారం వారు కోసిగిలో నిరసన చేపట్టారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నప్పటికీ నేటికి దేశంలో దళితులకు రక్షణ కరువైందన్నారు.. కాగా ఇంత జరుగుతున్నా, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు..పాఠశాలలో విద్యాబుద్దులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు ఇలా కిరాతకంగా దళిత విద్యార్థి పట్ల విచక్షణ రహితంగా ప్రవర్తించి దాడి చేయడం హేయమైన చర్య అన్నారు.. పాఠశాలలో ఉన్న కుండలోని నీరు తాగినందుకే ఇలా చేయడం సిగ్గుచేటని, నీరు తాగేందుకు కూడా దళిత విద్యార్థికి అర్హత లేదా అని ప్రశ్నించారు.. పాఠశాలలో విద్యార్థులను సమాంతరంగా చూడాల్సిన ఉపాధ్యాయుడే నీరు మైల పడిందని కొట్టి చంపడం ఎంత వరకు సమంజసమన్నారు.. అంతేకాక అదే రాష్ట్రంలో ఒక దళిత స్త్రీని నడిరోడ్డుపై పెట్రోల్ పోసి తగలపెట్టిన దుండగులకు మరణ శిక్ష విధించాలని డిమాండ్ చేసారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిందితుల పట్ల కఠినంగా వ్యవహరించి దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.. ఈ సమావేశంలో శివ, ఈరన్న, తాయన్న, ఉమేష్,మారెప్ప, తదితరులు పాల్గొన్నారు..

కాన్షీరామ్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి- స్వాములు

జూపాడుబంగ్లా, ఆగస్టు 19, ప్రభాతవార్త : ఒంగోలు జిల్లా చీరాలలో ఏర్పాటు చేస్తున్న బహుజన భాందవుడు కాన్షీరామ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి నందికొట్కూరు నియోజకవర్గంలోని బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు,శ్రేయోభిలాషులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని బహుజన సమాజ్ పార్టీ నందికొట్కూరు అసెంబ్లీ ఇన్‌చార్జ్ లింగాల స్వాములు పిలుపునిచ్చారు. మండలంలోని 80.బన్నూరు గ్రామంలో శుక్రవారం బహుజన సమాజ్ పార్టీ కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన 'కుల నిర్మూలన' పుస్తకం స్ఫూర్తితో పీడిత వర్గాల జీవితాల్ని రాజ్యాధికారం దిశగా తన నాయకత్వంలో ముందుకు నడపారన్నారు. రాజ్యాధికారమే మాస్టర్ 'కీ' అన్న అంబేద్కర్ మాటలను ఆదర్శంగా తీసుకొని 1984లో బహుజన సమాజ్ పార్టీ స్థాపించారన్నారు. బహుజన సమాజాన్ని రాజ్యాధికారం వైపు నడిపించడానికి అంబేద్కర్ చెప్పిన విదంగా 'భోధించు, సమీకరించు, పోరాడు' సిద్దాంతానికి అనుగుణంగా 1983 మార్చి 15 న డిల్లీ నుండి బయలుదేరి ఏడు రాష్ట్రాల మీదుగా 100 సైకిళ్ళతో 40 రోజులలో 4,200 కిలోమీటర్లు ప్రయాణించి ప్రజలను బహుజన ఉద్యమం వైపు మరల్చిన గొప్ప వ్యక్తి కాన్షీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, బోష్, నాగేశ్వరరావు, రాజు, చైతన్య,భాష్కర్,రవిలు పాల్గొన్నారు.

నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులుగా అందరివాడు రాముడు ఎన్నిక

బనగానపల్లెరూరల్,ఆగస్టు19,ప్రభాతవార్త: మెగాస్టార్ చిరంజీవి వీరాభిమాని అందరివాడు రాముడును జనసేన పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.జనసేన ప్రచార నిర్వాహణ కమిటీ జిల్లా సభ్యులు చిన్నబాబు,నీలి ప్రభాకర్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం ఆంజనేయస్వామి దేవాలయంలో ఏర్పాటుచేసిన కార ్యక్రమానికి జనసేన నాయకులు పత్తి సురేష్‌బాబు,బాలగుర్రప్ప,నాగప్రసాద్, నాగేంద్ర,అభిలాష్, చెన్నకిట్టు,విజయ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.చిరంజీవి యువత బనగానపల్లె నియోజకవర్గ అధ్యక్షులుగా అందరివాడు రాముడును ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు శాలువకప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ రాముడు తమకు ఊహ తెలిసినప్పటి నుంచి చిరంజీవికి వీరాభిమాని,ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని ఆయన శ్రమను గుర్తించి చిరంజీవి నియోజకవర్గ యువత అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.రాముడు జనసేన పార్టీకి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు హరి,సుభాన్,ప్రసాద్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చల్లా రామకృష్ణారెడ్డి జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్సీ

చల్లా ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి

అవుకు,ఆగస్టు19,ప్రభాతవార్త: అవుకు పట్టణంలో చల్లా ఘాట్ వద్ద ప్రజానేత అయిన కోవెలకుంట్ల మాజీ ఎమ్మెల్యే మరియు ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాలశాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మరియు ఎమ్మెల్సీ కే.శే.చల్లా రామకృష్ణారెడ్డి జయంతి సంద ర్భంగా ఆయన కుమారుడు,ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు చల్లా భగీరథరెడ్డి ఆయన మధుస్ముతులను స్మరించుకుంటూ నివాళులర్పించారు.అనంతరం వారి సమాధి వద్ద పూలమాల లువేసి నివాళులర్పించారు.అనంతరం చల్లా భవన్ వద్ద అవుకు ఉపసర్పంచ్ చల్లా రఘునాథరెడ్డి,జయచంద్రారెడ్డి,దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి,వైసీపీ నాయకులు చల్లా విక్రాంత్‌రెడ్డి,మెట్టుపల్లె వీరారెడ్డి,మేడం నాగరాజు,కందుకూరి రమణ,టీచర్ రామచంద్రారెడ్డి,వెంకటేష్,కాసుల సురేష్,సంక్రాంతి చిన్నపుల్లయ్య,చల్లా అభిమానులు,వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు కలిసి చల్లా రామకృష్ణారెడ్డి జయంతి సందర్భంగా నివాళులర్పించారు.

అక్రమ అరెస్టులను ఖండించిన ఎస్టీయూ నాయకులు

ఆదోనిలీగల్, ఆగస్టు19, ప్రభాతవార్త ; స్థానిక ఆర్ఆర్ కాలనీ ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ కార్యవర్గ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలోఎస్టీయూ ఉపాధ్యక్షుడు రమేష్‌నాయుడు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వీరచంద్రయాదవ్ మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని ఆత్మకూరు నుంచి స్మృతివనం వరకు పాదయాత్ర చేస్తున్న సీపీఎస్ ఉద్యోగులను పాదయాత్ర చేయకుండా పాత పెన్షన్‌కై పాదయాత్ర కార్యక్రమాన్ని నిలుపుదల చేసి ఆత్మకూరులో పోలీస్ స్టేషన్‌లో సీపీఎస్ ఉద్యోగులను అక్రమ అరెస్టు చేయడాన్ని, ప్రభుత్వ చర్యలను ఎస్టీయూ నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా చేస్తున్న పాదయాత్రను అడ్డుకోవడం గొంతునొక్కే చర్య అని, ప్రజాస్వామ్య దేశంలోవాక్ స్వాతంత్ర్యం కూడా తీసివేయడం దుర్మార్గమైన చర్య అని వాపోయారు. సీపీఎస్ రద్దు చేసిపాత పెన్షన్ అమలు కోసం మరింత ఉధృతంగా ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు గురురాజ, రంగస్వామి, విజయ్, జయరామ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బిఎస్ఎన్ఎల్ అద్భుతమైన 75 అఫర్లు

కర్నూలు ముస్సిపాలిటి, ఆగస్టు 19, ప్రభాతవార్తః భారత ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా అద్భుతమైన ఫ్రీడమ్ 75 అఫర్లను ప్రకటించిదని కర్నూలు బిజినెస్ ఏరియా జనరల్ మేనేజర్ జి రమేష్ తెలిపారు. ఈఅఫర్లు ఆగస్టు 10 నుంచి 30వ తేది వరకుమాత్రమే ఉంటుందని పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సది ్వనియోగం చేసుకోవాలని జనరల్ మేనేజర్ తెలిపారు.

విద్యారంగంలో సమస్యల పరిషారా్రనికై 23న బంద్

ఆస్పరి,ఆగస్టు 19,ప్రభాతవార్త : విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వానికి పతనం తప్పదని విద్యారంగ సమస్యలపై ఈ నెల 23న తేదీ విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఈ నెల 23న విద్యాసంస్థల బందుకు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టల్లో 2018 సంవత్సరం విడుదల చేసినటువంటి మెస్ బిల్లులే ఇప్పటికీ అమలు అవుతున్నాయని అయితే పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచి 2022 సంవత్సరం నూతన మెస్ చార్జీల పట్టికను తక్షణమే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాము,రవీంద్ర,మహేంద్ర,మనోజ్ తదితరులున్నారు.

ఏపీవైఎస్ఎస్ జిల్లా అధ్యక్షులుగా ఎరుకల రాజు ఎన్నిక

కర్నూలురూరల్,ఆగస్టు19,ప్రభాతవార్త: విజయవాడలో శుక్రవారం జరిగిన ఏపీవైఎస్ఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సమావేశంలో ఏపీవైఎస్ఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులుగా వై.రాజును రాష్ట్ర అధ్యక్షులు పాలపర్తి శ్రీనివాసరావు ఎంపిక చేసినట్లు రాజు తెలిపారు.ఈ సందర్భంగా వై.రాజు మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలుపుకుంటునన్నారు.కర్నూలు జిల్లాల ఎరుకల జాతి అభివృద్ధికి కృషి చేస్తానని,ప్రభుత్వం నుండి వస్తున్న అన్ని ఫలాలను అవగాహనలేక చాలా మంది ఉపయోగించుకోవడంలేదని వాటి పైన అవగాహన కల్పించి వాటిని ఉపయోగించుకునేలా కృషి చేస్తానన్నారు.అదే విధంగా మారుమూల ప్రాంతాలలో ఉన్న వారికి విద్య,వైద్య విషయాల పై కూడా అవగాహన కల్పించి ఎరుకల జాతిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని రాజు పేర్కొన్నారు.

తెర్నేకల్ విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయం

తుగ్గలి,ఆగస్టు 19,ప్రభాతవార్త : మండలంలోని తెర్నేకల్‌లో చదువుకున్న విద్యార్థి కుటుంబానికి పీడి, పూర్వ విద్యార్థులు,తోటి స్నేహితులు ఆర్థిక సహాయం అందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06విద్యాసంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థి ఎన్ నరసింహారావు స్వగ్రామం కప్పట్రాళ్లలో జూలై 13న విద్యుత్‌ఘాతానికి గురై మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు పేద కుటుంబం అయిన నరసింహారావు కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో దాదాపు రూ.80వేలు ఆర్థిక సహాయాన్ని వారి గ్రామమైన కప్పట్రాళ్లకు వెళ్లి అందించారు. నరసింహారావుకు భార్య,ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె కలదు. నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఒక నిమిషం మౌనం పాటించారు. పరామర్శించిన వారిలో అప్పుడు పాఠశాలలో పనిచేసిన ఫిజికల్ డైరెక్టర్ యం వెంకటేశ్వర్లు,2006విద్యార్థులు పాల్గొన్నారు.

బిఎస్పి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి లక్ష్మినారాయణను గెలిపించండి

:- ఏపి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు బొల్లవాని పల్లె కృష్ణమాదిగ

తుగ్గలి,ఆగస్టు 19,ప్రభాతవార్త : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న నియంతృత్వ పోకడలను అరికట్టాలంటే ప్రశ్నించే శక్తులు చట్టసభల్లో ఉండాలని ఏపి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు బొల్లవాని పల్లె కృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పగిడిరాయి,కొత్తూరు గ్రామానికి చెందిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల బిఎస్పీ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి కె లక్ష్మీనారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చదువుకున్న వ్యక్తులు నేడు జరుగుతున్న అరాచకాలను గుర్తించి ప్రశ్నించే గొంతు అయినటువంటి బిఎస్పీ పార్టీ అభ్యర్థిని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించి చట్టసభకు పంపాలని అన్నారు.

సిపిఐ రాష్ట్ర మహాసభల పోస్టర్ల విడుదల

కోడుమూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త : సిపిఐ 27వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ కోరారు. పట్టణంలోని ఏఐటియుసి కార్యాలయంలో శుక్రవారం సిపిఐ నాయకులు మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. సిపిఐ కోడుమూరు మండల కార్యదర్శి బి.రాజు, పట్టణ కార్యదర్శి ఏ.రాముడులు కార్యకర్తలతో కలిసి కృష్ణ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26నుంచి 28వ తేది వరకు విశాఖపట్నంలో పార్టీ 27వ మహాసభలు జరుగుతాయన్నారు. 26వ తేదీన మధ్యాహ్నంరెండు గంటలకు విశాఖపట్నంలో అతి పెద్ద ప్రజా ప్రదర్శన అనంతరం అదే

మండలంలో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

మద్దికెర,ఆగస్టు 19,ప్రభాతవార్త : మండలంలో మద్దికెర,ఎం అగ్రహారం,పెరవలి తదితర గ్రామాల్లో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. మహిళలు తమ చిన్నారులను కృష్ణుడి వేషాధారణ వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం ఆయా గ్రామాల్లో చిన్నారుల చేత ఉట్టికొట్టించారు. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని ఆయా గ్రామాల్లో ఊరేగించారు. పెరవలి రంగనాథ స్వామి దేవాలయంలో కృష్ణాష్టమిని పురస్కరించుకుని శ్రీరంగనాథస్వామి సమేత భూదేవిలను పల్లకిలో ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

వెల్దుర్తి,ఆగస్టు19,ప్రభాతవార్త : వెల్దుర్తి మండలంలో శుక్రవారం క్రిష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక సత్యసాయి ఇంగ్లీష్ మీడియం,శారద విద్యానికేతన్,పద్మవిద్యవికాస్ పాఠశాలల్లో విద్యార్థినీ,విద్యార్థులు శ్రీకృష్ణుడు,గోపికల వేషధారణలను ధరించి నృత్యం చేయడం అందరిని అలరించింది.అదేవిధంగా పట్టణంలోని పశులోని దేవాలయంలో ఉన్న శ్రీకిష్ణుని మందిరంలో నిర్వాహకులు ప్రత్యేకపూజలు చేశారు.క్రిష్ణాష్టమి పండుగ సందర్భంగా చిన్నారులు క్రిష్ణుడు,గోపికల వేషాలు వేసి కోలాటాలు ఆడారు.పట్టణ పురవీధుల్లో శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహాన్ని,చిత్రపటాన్ని ట్రాక్టర్‌లో ఊరేగింపు చేస్తూ చిన్నారులు,యువత,పెద్దవారు నృత్యాలు చేశారు.వారు చేస్తున్న నృత్యాలు అందరిని అలరించాయి.ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ శ్రీకృష్ణుని జన్మాష్టమినే గోకులాష్టమి అని అంటారన్నారు.ఇది వార్షిక హిందూ పండుగ,ఇది విష్ణువు యొక్క ఎనిమిదవ అవతారమైన శ్రీకృష్ణుని జన్మదినాన్ని సూచిస్తుందన్నారు.ఈ పండుగ రోజున భక్తులు ఉపవాసం ఉంటారని,మరుసటి రోజున రోహిణి నక్షత్రం,అష్టమి తిథి పూర్తయినప్పుడు దాన్ని విచ్ఛిన్నం చేస్తారన్నారు.కృష్ణుని బాల్యం గురించి భక్తులకు వివరించారు.భక్తులకు తీరప్రసాదాలు అందించారు.మండలంలోని అన్ని గ్రామాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు,భక్తులు,పాఠశాలల నిర్వాహకులు జి.వి.రమణ యాదవ్,గఫూర్,జలప్రతాప్,కాత్యాయినీ,బడేసాహెబ్‌తో పాటు శ్రీకృష్ణజయంతోత్సవ కమిటీ సభ్యులు రమేష్‌యాదవ్,సురేష్‌యాదవ్,పామయ్య,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

రాంపురంలో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

తుగ్గలి,ఆగస్టు 19,ప్రభాతవార్త : మండల పరిధిలోని రాంపురం గ్రామంతో పాటు పలు గ్రామాల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాంపురం గ్రామంలో స్థానిక వైసిపి నాయకుడు గంగాధర్,ఓబులేసు,ఫీల్డ్ అసిస్టెంట్ బద్రి,రామాంజనేయులుతో పాటు మరింతమంది గ్రామ పెద్దలతో కలిసి కృష్ణుడి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగలు భారతీయ సంస్కృతి,సంప్రదాయాలకు నిలువుటద్దమన్నారు. పురాణాల ప్రకారం విష్ణువుకు సంబంధించిన దశావతారాల్లో శ్రీకృష్ణ అవతారానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఎందుకంటే కృష్ణుడే భగవద్గీతను బోధించి మనందరికి దారి చూపాడన్నారు. అంతేకాదు తన చిన్నతనంలో అల్లరి చేష్టలతోనూ జీవిత పరమార్థాన్ని చెప్పాడని చాలామంది నమ్ముతారని కన్నయ్య వెన్నదొంగగా అందరి మనసులను కొల్లగొట్టేశాడన్నారు. గోపాలుడు సోదరుడిగా అసోరా సింహరిగా ధర్మ సంరక్షకుడిగా ఎన్నో కీలకమైన పాత్రలను శ్రీకృష్ణుడు పోషించాడన్నారు. ఆ కృష్ణకరుణ అందరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల హాస్పటల్, ఆగష్ట 19, ప్రభాతవార్తఃి శ్రీకష్టాష్టమి పర్వదినం సందర్భంగా స్టార్ సొసైటి అధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులతో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా గోపీకల వేషధారణలో, ఉట్టికొట్టించారు. అలనాటి శ్రీకృష్ణుడు చేసిన చిలిపితనం, కొంటెతనం, వెన్నముద్దల దొంగ తదితర వాటిని జ్ఞాపకాలతో పిల్లలకు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో స్టార్ సొసైటి నిర్వాహకులు వై రాజేశ్వరమ్మ, హాస్టల్‌వార్డన్ నాగలక్ష్మీ, జ్యోతి, ఎన్‌ఐపి రాజు, లక్ష్మీదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా, ఆగస్టు 19, ప్రభాతవార్త : మండల వ్యాప్తంగా శ్రీకృష్ణాష్టమి వేడుకల్ని శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రదానంగా శ్రీక ృష్ణ భక్తులతో పాటు కులదైవంగా భావించే యాదవులు ఈ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు.జూపాడుబంగ్లా, తంగడంచ, తూడిచెర్ల తదితర గ్రామాల్లో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులున్న తల్లిదండ్రులు వారితో శ్రీక ృష్ణుడు, రాధ,గోపిక వంటి వేశధారణలు వేయించి అందులో స్వామి వారిని చూసుకుకొని ఆనంద పరవశంలో మునిగితేలారు. వారితో ఫోటోలు,సెల్ఫీలు తీసుకుని బంధువులకు,స్నేహితులకు పంపించి ఆనందడోలికల్లో మునిగితేలారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

కోవెలకుంట్ల,ఆగస్టు19,ప్రభాతవార్త : కోవెలకుంట్ల పట్టణంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా అరంభము అయ్యాయి. ఈ వేడుకలను మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు నిర్వాహక కమిటి చెప్పారు. అందులో బాగంగా స్థానిక జిసిఆర్ కాంప్లెక్సు ఖాళీ స్థలము స్వామి ప్రబోదానంద సా స్వామి శిష్యులు విగ్రహాన్ని ప్రతిష్టించారు. పట్టణముల మునుపు ఎన్నడు లేని విదంగా కృష్ణాష్టమి వేడుకల్లో అవేషంగ భక్తులు పాల్గొని పూజలు చేశారు.

ఆదోని రూరల్,ఆగస్టు 19,ప్రభాతవార్త : గోకులాష్టమి సందర్భంగా తితిదే ఆధ్వర్యంలో గోమాతకు పూజలు..యుగాలు మారినా తరాలు మారినా..శ్రీ కృష్ణుడు ప్రబోధించిన భక్తి మార్గం సమస్త మానవాళికి ఆదర్శమని శారదా జ్ఞాన పీఠం పీఠాధిపతులు పూజ్యపాద శ్రీశ్రీశ్రీ శివయోగీంద్ర సరస్వతి స్వామీజీ అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థానం నందు నిర్వహించిన గోకులాష్టమి వేడుకలలో భాగంగా గోపూజ,ఉట్లోత్సవం,చిన్నారులచే శ్రీకృష్ణుని వేషాధారణ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ స్వామీజీ అనుగ్రహభాషణం చేశారు. మనం ధర్మాన్ని నమ్ముకుంటే దైవం మనవెంటే ఉండి కాపాడుతుందని యుగయుగాల చరిత్ర మనకు ఇదే తెలిపిందన్నారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఇప్పుడు చేస్తున్న కార్యక్రమాలతో పాటు ఇంకా విశేష కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సనాతన ధర్మ ప్రచారకులు యోగేశ్ ప్రభు,కమలేష్ ప్రభు శ్రీకృష్ణ భక్తితత్వం గురించి భక్తులకు ఉపదేశించారు. తితిదే,హిందూ ధర్మ పరిషత్ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి మాట్లాడుతూ భారతీయ సనాతన వైదిక ధర్మ వ్యాప్తి కోసం తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మప్రచార పరిషత్ ఎన్నెన్నో ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని అన్నారు. గోకులాష్టమి సందర్భంగా గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి,బాలలచే వివిధ దేవతామూర్తుల వేషాధారణలతో పురవీధుల గుండా నగర సంకీర్తనలతో శోభాయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో తితిదే ధర్మప్రచార మండలి సభ్యులు ఎన్ భీమిరెడ్డి,వి శ్రీనివాసరెడ్డి,లలితా పీఠం పీఠాధిపతులు గురుమేడా సుబ్రమణ్యం స్వామి, వెల్దుర్తి హనుమాన్ పీఠం రామాంజనేయులు,లక్ష్మీరెడ్డి,శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థానం నిర్వాహకులు హనుమంతరెడ్డి,భజన గురువు నీలకంఠం,శ్రీవారి సేవకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన ప్రసాదం ఏర్పాటు చేశారు.

నందికొట్కూరు,ఆగష్ట 19,ప్రభాతవార్తఃి పట్టణంలోని కోట వీధిలో వెలసిన శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు కోలాహలంగా జరిగాయి.ఉదయం నుండే యాదవ సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమం చిన్నారుల వేషదారణ కేరింతలతో కన్నుల పండువలా నిర్వహించారు. మధ్యాహ్నం తీర్థప్రసాదాలతో భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో గొర్రెల పెంపకదార్ల సహకార సొసైటి అధ్యక్షులు బాస్కర్‌యాదవ్, యాదవ సంఘం నాయకులు శంకర్‌యాదవ్, కృష్ణయాదవ్, నరసింహ్మలు, శివన్నయాదవ్, శశికుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లెరూరల్,ఆగస్టు19,ప్రభాతవార్తఃి మండల కేంద్రమైన బనగానపల్లె మండలంలో శు క్రవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.శ్రావణమాసం శుక్రవారం అష్టమ తిథి కావడంతో పట్టణంలోని శ్రీ హట్టిముని స్వామి దేవస్థానంలోని కృష్ణమందిరంలో హరి ఓం శ్రీకృష్ణ దేవాలయం కమిటీ,గీతా సంఘం,వీహెచ్‌పీ ధార్మిక మండలిల ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఉదయం శ్రీకృష్ణ మందిరంలో స్వామివారికి పుష్పాభిషేకం జరిగింది.అనంతరం ఆధ్యాత్మిక గురూజీ వి.రామశేషయ్య ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ సంఘటనా కార్యదర్శి దొంతా వెంకటేశ్వర్లు,రిటైర్డ్ ఉపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి,రిటైర్డ్ ఉపాధ్యాయుని సుబ్బలక్ష్మి,వీహెచ్‌పీ ప్రకండ,జి.ఓబుళరెడ్డి,వీహెచ్‌పీ కిశోర్‌కుమార్‌లు పాల్గొని ప్రసంగించారు.అనంతరం ఉట్టికొట్టు కార్యక్రమం,స్వామి వారి రథోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.వారికి ఆలయ కమిటీ వారు అన్నదానం ఏర్పాటు చేశారు.

కోయిలకొండ గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్న భక్తులు

క్రిష్ణగిరి,ఆగస్టు19,ప్రభాతవార్త : మండలంలోని అన్ని గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.కోయిలకొండ గ్రామంలో శ్రీకృష్ణుడిని ప్రతిమను ప్రతిష్టించి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భగవానుడు కృష్ణుడు చేపట్టిన లీలను ప్రపంచం కోసం ఆయన ఆచరించిన తెలిపిన భగవద్గీతను వినిపించారు.ప్రతి వారు ధర్మమార్గంలో నడిచి సమాజ ఉన్నతికి పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రబోదానంద భక్త బృందం వారు పాల్గొన్నారు.



చిప్పగిరి,ఆగస్టు 19,ప్రభాతవార్త : మండల పరిధిలోని నగరదోన గ్రామంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం అంబరాన్నంటాయి. గ్రామంలో యాదవ సభ్యులు హోసూరు ఎర్రిస్వామి,వెంకటేశ్వర్లు,స్వామి కొండప్ప, రంగన్నల ఆద్వర్యంలో శ్రీకృష్ణ దేవాలయాన్ని ప్రత్యేక విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉదయమే స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. అనంతరం మద్యాహ్నం గ్రామ ప్రజలందరికి కూడ అన్నదాన కార్యక్రమం సంఘాల సుంకయ్య ఏర్పాటు చేయించారు. సాయంత్రం యువకులందరు రంగునీళ్లతో ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి ఊరేగింపు కార్యక్ర మంలో పలువురు చిన్నారులు శ్రీకృష్ణుడు,గోపిక,రాధల వేషాధారణలో ప్రజల ను అలరించారు. అన్నదాత సంఘాల సుంకయ్య,సోము గుండప్ప,సంజన, సంజీవరాయుడు, అంజి,శివయోగి,రంగస్వామి,రామాంజనేయులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల, ఆగష్ట 19, ప్రభాతవార్త : హిందువుల అరాధ్యదైవం, భగవద్గీత ప్రదాత శ్రీకృష్ణుడి జయంతి వేడుకలను మండలంలోని వివిధ గ్రామాలలో భక్తులు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. మండలంలోని కొలిమిగుండ్ల, మీర్జాపురం గ్రామలలో ఇందూ జ్ఞాన వేదిక (త్రైతసిద్ధాంత), ప్రబోధా సేవాసమితి వారి అధ్వర్యంలో స్థానిక వాల్మికి అలయం ముందు ప్రతిష్టించిన శ్రీకృష్ణుడి ప్రతిమకు ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. పలువురు గ్రామపెద్దలు, భక్తులు పూజల్లో పాల్గొన్నారు. వారం రోజుల పాటు శ్రీకృష్ణుడి ప్రతిమకు పూజలు నిర్వహించి, అనంతరం గ్రామోత్సవం కార్యక్రమంతో వేడుకలు ముగుస్తామని సభ్యులు రామక్రిష్ణారెడ్డి, నాయుడు తెలిపారు. ఈనెల 25న స్వామివారి ప్రతిమను గ్రామ పుర వీధులగుండా గ్రామోత్సవాన్ని నిర్వహించనున్నట్లు త్రైతసిద్ధాంత సభ్యులు తెలిపారు. అదేవిధంగా మండలంలోని నాయినిపల్లె, కొలిమిగుండ్ల గ్రామాల్లో యాదవ సంఘం వారు క్రిష్ణాష్టమి వేడుకలు నిర్వహించి, పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీవైశ్యేన్ ఎరబోతుల పాపిరెడ్డి క్రిష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటిక్యాల శ్రీకృష్ణ మందిరం, అంకిరెడ్డిపల్లి గీతాశ్రమం, కనకాద్రిపల్లె, పెట్నికోట, చింతలాయపల్లె తదితర గ్రామాల్లో క్రిష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంత సభ్యులు మీర్జాపురం రామక్రిష్ణారెడ్డి, పిఎంహెచ్.నాయుడు, బాలు, బాబు, హరి, భూపాల్, వేణుయాదవ్ పలువురు భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని ఇటిక్యాల గీతామందిరంలో జయదేవ్‌స్వామి అధ్వర్యంలో గీతాజయంతి వేడుకలు నిర్వహించారు. అంకిరెడ్డిపల్లెలో కృష్ణాష్టమి వేడుకలను పురష్కరించుకొని గీతా పారాయణం చేశారు.

కౌతాళం, ఆగస్టు19, ప్రభాతవార్త ; మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి పుణ్యక్షేత్రంలో శుక్రవారం దేవస్థాన ఈఒ వాణి ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె గోపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. గోమాతకు పూజలు చేశారు. శ్రీకృష్ణాష్టమి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీకృష్ణాష్టమి విశేషాలను తెలియజేశారు. ధర్మరక్షణలో శ్రీకృష్ణుడు ప్రముఖపాత్ర పోషించాడని, శ్రీకృష్ణుడి లీలల్లో పరమార్థాలు ఉంటాయని, కృష్ణుడి జీవిత విశేషాలను వివరించారు.

ఆలూరు,ఆగస్టు 19,ప్రభాతవార్త : మండలంలోని మొలగవల్లి గ్రామంలో శ్రీ కృష్ణజన్మాష్టమి సందర్భంగా శుక్రవారం సాయంత్రం శ్రీకృష్ణుడి రథోత్సవం అశేష భక్తజనుల మద్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారికి గోపూజ,పంచామృతాభిషేకం,కుంకుమార్చన, మహామంగళారతి తదితర విశిష్ట పూజలు నిర్వహించారు. గ్రామంలోని భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి మొక్కుబడులు చెల్లించుకున్నారు. వేలాదిమంది భక్తుల మద్య శ్రీకృష్ణ రథోత్సవాన్ని గ్రామపురవీధుల గుండా ఊరేగించారు. గ్రామంలోని చిన్నారులు శ్రీకృష్ణుడి వేషాధారణలు ఆకట్టుకున్నాయి. రథోత్సవం సందర్భంగా గ్రామంలో యువకులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి రామ్‌నాథ్‌యాదవ్, తెదేపా మండల కన్వినర్ అశోక్‌యాదవ్, సర్పంచ్ మోహన్‌రాజు,వైస్ ఎంపిపి కురువ శ్రీరాములు,ఎంపిటిసి సునంద పటేల్ యాదవ్,మాజీ సర్పంచ్ రంగస్వామి,అంజినేయ,ఈరప్ప,కరివేముల తిమ్మప్ప,బంగారు నాగరాజు,ప్రసాదు,చనగొండ్ల సోమన్న,రామయాదవ్, వెంకన్న,శ్రీరాము,జయరాము తదితరులు పాల్గొన్నారు.

మిడుతూరు,ఆగష్ట 19,ప్రభాతవార్తఃి శ్రీకృష్ణజన్మాష్టమికి ఎన్నో రపత్యేకతలునానయి. ముఖ్యంగా శ్రీకృష్ణాష్టమి వండుగ రాగానే చిన్నారులు క్షకృష్ణ రూపంలో దర్శనమిస్తూ అలరిస్తుంటారు. పిల్లలకు శ్రీకృష్ణుని వేషం వేయించి వారిని చూస్తు తల్లిదండ్రులు, భంధుమిత్రులు మురిసి పోతుంటారు. కాగా మిడుతూరులోని బనూనరు చంద్రారెడ్డి మనువరాళ్ళు అయిన కవల పిల్లలు తులసి, జయతులసిలు కృష్ణుని వేషదారుణలో అలరించారు.

గోనెగండ్ల ఆగస్టు 19 ప్రభాతవార్త : మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.శ్రీకృష్ణాష్టమి స్వామివారికి పూజా కార్యక్రమం నిర్వహించారు.శ్రీకృష్ణ జన్మదినం సందర్భంగా ఉదయం స్వామివారికి తుంగభద్ర జలంతో అభిషేకం నిర్వహించారు.అనంతరం తులసీ అర్చన, నవగ్రహపూజ,క్షీరాభిషేకం,మహామంగళహారతి నిర్వహించి,వేదపండితులు మంత్రోచ్చారణలతో పూజలు నిర్వహించారు.సాయంత్రం భజన కార్యక్రమం నిర్వహించి,విగ్రహ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం స్వామి వారికి అభిషేకం నూతన వధూవరులచే గోపూజా కార్యక్రమం, సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారని తెలిపారు.

కర్నూలు విద్య, ఆగష్ట 19, ప్రభాతవార్తఃి కర్నూలులోని శ్రీఅవధూత రామిరెడ్డి తాత సేవాసంస్థన్ నందు రంగరంగవైభవంగా శ్రీకృష్ణాష్టమి శ్రీఅవధూత రామిరడ్డి తాత జన్మదిన వేడుకలు శుక్రవారం నిర్వహించారు. శ్రీకృష్ణుని విగ్రహానికి పంచామృత అభిషేకం, అర్చన మహారధీ విష్ణుసహస్రనామ పారాయణం, అనంతరం కల్లూరి ఏస్టేట్‌లోని శ్రీరామిరెడ్డి తాత గోశాల గోమాతలకు ప్రతే ్యక పూజాకార్యక్రమంలో భాగంగా గోమాతలకు మంగళస్నానం పూజాహోం చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. శ్రీఅవధూత రామిరెడ్డి తాత జన్మదినం సందర్భంగా సంస్థాన్‌లో ఉదయం మేలుకోల్పు, మంగళస్నానం అనంతరం అర్చన భక్తుల గోత్ర నామాలతో పూజలు జరిపించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో సంస్థాన్ అధ్యక్షులు దాసరి రామచం ద్రారెడ్డి, కమిటీ సభ్యులు ఇ హనుమంతరెడ్డి, ఎన్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

బనగానపల్లెరూరల్,ఆగస్టు19,ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణ శివార్లలోని ఎస్సా ర్బీసీ కాలువ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ శంకర్ నాయక్ శుక్రవారం తెలిపారు.మృతి చెందిన వ్యక్తి వెంకటేష్(45) అతని వద్ద ఉన్న మెడికల్ బిల్లుల ద్వారా తెలుస్తుందన్నారు.చొక్కా జేబులో ఎస్వీఆర్ఆర్ గవర్నమెంట్ జనరల్ తిరుపతి,గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి మహబూబ్‌నగర్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మక్తల్,నారాయణపేట, తెలంగాణ 2021 నవంబర్ నెలలో ఆసుపత్రికి వెళ్లిన బిల్లులు ఉన్నాయని తెలిపారు.మృతుడు 5.6అడుగుల ఎత్తు,చామన ఛాయ కలర్,ఒంటి పై జంజము,మెడలో రుద్రాక్షమాల,కుడి చేతి పైన ఐలవ్ యు అనే ఇంగ్లిష్ అక్షరాలు ఉన్నాయని తెలిపారు.ఆచూకీ తెలిసిన వారు బనగానపల్లె పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్ఐ శంకర్‌నాయక్ తెలిపారు.ఆచూకీ తెలిసిన వారు సీఐ సుబ్బరాయుడు 9121101123,ఎస్ఐ శంకర్‌నాయక్ 9121101124 నంబర్లకు తెలియజేయాలని ఆయన కోరారు.

ప్రభుత్వాసుపత్రిలో అన్ని సమస్యలే

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

నంద్యాల విద్య, ఆగస్టు 19, ప్రభాతవార్తః నంద్యాల జిల్లా ఆసుపత్రిలో అని న్ని సమస్యలే . ఆసుపత్రిలో న్యూరోసర్జన్ డాక్టర్ లేకపోవడం చాల బాధకరం. న్యూరోసర్జన్ డాక్టర్‌లేకుండా ఎంఆర్ఐ, స్కానింగ్ చేయకూడదన్నారు. సీనియర్ డాక్టర్ సంతకం చేస్తేనే స్కానింగ్, ఎంఆర్ఐ చేస్తామని చెప్పడం చాల దుర్మార్గమని సిపిఐఎం నాయకులు సద్దాం వుసేన్, రత్నమయ్యలు పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గుండె నిపుణుల డాక్టర్లు లేకపోవడంతో గుండె సంబంధిత రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే గుండెనిపుణుల డాక్టర్‌ను ఏర్పాటు చేయాలని, అన్నిరోగాలకు సంబంధించి మందులు అందుబాటులో ఉంచాలని, ఓపి కౌంటర్లు పెంచాలని, కేవలం రెండు కౌంటర్లు ఉన్నందువల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 24 గంటలు రోగులకు తాగునీరు అందుబాటులో ఉండాలని తదితర సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు సిపిఐఎం మండల కమిటీ సబ్యులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో ఆలూరు గడ్డపై తెదేపా జెండా ఎగురవేసేందుకు కృషి

:- తెదేపా మాజీ ఇంచార్జ్ వైకుంఠం మల్లికార్జునచౌదరి

నారాలోకేష్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న వైకుంఠం మల్లికార్జునచౌదరి

ఆలూరు,ఆగస్టు 19,ప్రభాతవార్త : రానున్న ఎన్నికల్లో ఆలూరు గడ్డపై తెలుగుదేశం జెండా ఎగురవేసేందుకు సాయశక్తులా కృషి చేస్తామని ఆలూరు నియోజకవర్గ తెదేపా మాజీ ఇంచార్జ్ వైకుంఠం మల్లికార్జునచౌదరి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నగరంలో ఏపి తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా వైకుంఠం మల్లికార్జున చౌదరి మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ సమస్యల గురించి నారా లోకేష్‌తో చర్చించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయనతో పాటు వ్యాపారవేత్త శైలేందర్, ఆలూరు తెదేపా నాయకులు గుర్రం అనిల్,యువ నాయకులు జాహీర్ తదితరులున్నారు.

నేటి నుంచి టమోట వేలం

పత్తికొండ,ఆగస్టు19,ప్రభాతవార్త: పత్తికొండ పట్టణంలోని మార్కెట్‌యార్డులో రైతులు పండించిన టమోట పంటను మార్కెట్‌లోనే కొనుగోలు చేస్తామని జిల్లా అధికారి నారాయణ మూర్తి తెలిపారు.శుక్రవారం ఆయన మార్కెట్‌యార్డులో టమోట వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు.రైతులు పండించిన టమోట పంటను మార్కెట్‌యార్డు తీసుకురావాలని ఇక్కడే కమిషన్ ఏజెంట్లు పంటను కొనుగోలు చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మారె ట్‌యార్డు కార్యదర్శి కార్లెస్,మార్కెట్‌యార్డు సిబ్బంది,వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సహాయం

దేవనకొండ,ఆగస్టు 19,ప్రభాతవార్త : మండల కేంద్రమైన దేవనకొండ ఎఫ్ఆర్ హైస్కూల్ ఆవరణలో శుక్రవారం ఎం బిబిఎస్ పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. మండల కేంద్రమైన దేవనకొండ గ్రామానికి చెందిన హరిజన లాలప్ప అనే విద్యార్థి, తిరుపతి ఎస్వి యూనివర్సిటీలో నేలతలమారి గ్రామానికి చెందిన రవి, చంద్రిక కర్నూలు విశ్వభారతి మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ విద్యాభ్యాసం చేస్తున్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి కుటుంబాల్లో విద్యార్థుల చదువులకు ఆటంకం లేకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో రిటైర్డ్ హెచ్ఎం కె ఉచ్చీరప్ప ఒక్కొక్క విద్యార్థికి రూ.10వేలు,ఎఫ్ఆర్ హైస్కూల్ కరస్పాండెంట్ రఘునాథ్ లాలప్ప అనే విద్యార్థికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పేద విద్యార్థుల అభివృద్ధికి తమవంతు ఆర్థిక సహాయం అందచేస్తామని తెలిపారు. పాఠశాల హెచ్ఎం ఉచ్చీరప్ప,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'ముగిసిన శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్టోత్సవాలు ..'

- పాల్గొన్న జడ్పీచైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

బెలుం(కొలిమిగుండ్ల), ఆగష్టు 19, ప్రభాతవార్త : మండలంలోని బెలుం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ ఆలయంలో విగ్రహ ప్రతిష్టోత్సవాలు శుక్రవారం వైభవంగా ముగిశాయి.శ్రీమన్నారాయణ గురు పీఠం ఆధ్వర్యంలో నిర్వాహకులు బాచం ఈశ్వరరెడ్డి, వెంకటశివారెడ్డి, వెంకట రవీంద్రారెడ్డి, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామి వారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా సామూహిక గీతా పారాయణం, స్వామి వారి ఉత్సవ విగ్రహానికి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. చెక్క భజన, కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అకట్టుకున్నాయి. భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నందిపాడు సర్పంచ్ గుర్వి రెడ్డి, పేరం సత్యాలరెడ్డి, వైవిఎస్ నారాయణరెడ్డి, బెలుం శేఖర్ పలువురు ప్రముఖులు, పెద్ద ఎత్తున భక్తులు ప్రతిష్ట ఉత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు.



పూజల్లో పాల్గొన్న జడ్పీచైర్మేన్ ఎర్రబోతుల, భక్తులు

గర్భిణిల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డ్యూటీ డాక్టర్లపై చర్యలు తీసుకొవాలి

నీటి సమస్య ఉంది తీర్చాలని ఎమ్మెల్యేను అడిగిన మహిళలు

గడప గడపలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీదేవి

మద్దికెర,ఆగస్టు 19,ప్రభాతవార్త : మండల పరిధిలోని పెరవలి గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పత్తికొండ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవి,జడ్పిటిసి మురళీధర్‌రెడ్డిలతో కలిసి ఇంటింట తిరిగారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాలు తదితర అంశాలపై ప్రజలకు తెలియ జేస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా స్థానిక వీధిలో కొంతమంది మహిళలు తమకు నీటి సమస్య తీవ్రంగా ఉందని కొళాయిలు కూడ లేవని అందువల్ల ఇబ్బందులు పడుతున్నామని ఆమె దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే ఇంటింటికి కుళాయి కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరసిం హమూర్తి,డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు,ఈఓఆర్‌డి మద్దిలేటిస్వామి,వివిధ శాఖల అధికారులతో పాటు మాజీ సర్పంచ్‌లు వెంకటేశ్వరరెడ్డి,శాంతన్న,సీతారామిరెడ్డి,సర్పంచ్ కారుమంచి మల్లికార్జున, వైసిపి నాయకులు రామలింగారెడ్డి,దస్తగిరిగౌడ్‌తో పాటు పలువురు వున్నారు.**నేడు సచివాలయం ప్రారంభోత్సవం :-** మండల కేంద్రమైన మద్దికెరలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమీపంలో కొత్తగా నిర్మించిన సచివాలయ భవనాన్ని శనివారం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ప్రారంభిస్తున్న మండల అధ్యక్షురాలు దొనిపిగారి అనిత,జడ్పిటిసి సభ్యులు మురళీధర్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి శ్రీనివాసయాదవ్‌లు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ సచివాలయ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే శ్రీదేవి వస్తున్నారని ఉదయం 7గంటలకు స్థానిక మద్దమాంబ దేవాలయంలో ప్రత్యేకపూజలు అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం ఉంటుందని అనంతరం ప్రారంభోత్సవం ఉంటుందన్నారు. అందువల్ల ప్రజాప్రతినిధులు,నాయకులు,అధికారులు పాల్గొనాలన్నారు.

ప్రజల పక్షానే జనసేన పార్టీ

ప్రజలు జనవాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

కర్నూలు, ఆగస్టు 19, ప్రభాతవార్త : ఈనెల 21న రాయలసీమ నాలుగు జిల్లాలకు సంబంధించి జనవాణి కార్యక్రమం తిరుపతిలో నిర్వహించబడుతుంది అని చింత సురేష్ బాబు గారు వెల్లడించారు. ఈరోజు స్థానిక బిర్లా కాంపౌండ్ లో జనసేన పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చింత సురేష్ బాబు మాట్లాడుతూ కర్నూలు జిల్లా ప్రజలు మీ సమస్యలు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు విన్నవించుకోవడనికి ఇది ఒక గొప్ప అవకాశం అని ప్రజా సమస్యలు ప్రబుత్వంపై ఒత్తిడి తెచ్చి పరిష్కారమయ్యే దిశగా ఈ జనవాణి కార్యక్రమాన్ని జనసేన పార్టీ రూపొందించిందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో లో ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన కాలం గడుపుతున్న ఏకైక పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. ఈ వైసీపీ నాయకులు గడపగడపకు అనే ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు ప్రజలు సమస్యలను నాయకులకు చెబుతూ ఎదురు తిరగడంతో నోటి మీద వేలు వేసుకొని మొఖం చాటేస్తున్నారు అని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కౌలు రైతు భరోసా కార్యక్రమంలో ఒక్కొక్కరికి లక్ష చొప్పున ఆర్థిక సాయం అందజేస్తూ ఉంటే ఈ ప్రబుత్వం వాళ్లు కౌలు రైతులే కాదని చెప్పడం సిగ్గుచేటు అని మరి వాళ్లు కౌలు రైతులే కాదని వైసీపీ నాయకులు ఒక్కరినైనా నిరూపించగలరా అని సవాల్ విసిరారు.. ఈ కార్యక్రమంలో రాయలసీమ మహిళ ప్రాంతీయ కమిటీ సబ్యురాలు హసీనా బేగం జిల్లా నాయకులు మంజునాథ్, సుధాకర్ ,చల్ల వరుణ్, బజారి, రాంబాబు, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

రాజస్థాన్ దళిత విద్యార్థి హత్యాఖాండపై నిరసన

భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

కర్నూలు, ఆగస్టు 19, ప్రభాతవార్త : రాజస్థాన్ లో దళిత విద్యార్థి ఇంద్రకుమార్ మేఘ్వాల్ పై అగ్ర కుల ఉపాధ్యాయుడు పాల్పడిన కులవివక్ష దాడి,హత్య ను ఖండిస్తూ భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ రాష్ట్ర కన్వీనర్ యస్.విజయభాస్కర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఇటీవలే డెబ్భై ఐదవ స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించుకున్న ఈ దేశంలో ఇప్పటి కీ దళితలు కులవివక్షత కు,అంటరానితనానికీ గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. రాజస్థాన్ రాష్ట్రం జాలోర్ జిల్లా సునారా గ్రామంలో సరస్వతి విద్యామందిర్ నందు మూడవ తరగతి చదువుతున్న తొమ్మిది సంవత్సరాల దళిత విద్యార్థి ఇంద్రకుమార్ మేఘ్వాల్ ని అగ్రకులానికి చెందిన ఉపాధ్యాయుడు విచక్షణారహితంగా, దారుణంగా దాడి చేయడం వలన దాదాపు ఇరవై ఒక్క రోజులు పైగా మృత్యువుతో పోరాడి ఈ నెల పద్నాలుగవ తేదీ న తుదిశ్వాస విడువడం జరిగింది. దేశంలో కోట్లాది మంది దళితులకు నిజమైన స్వాతంత్ర్యం రాలేదనడానికి ఇంద్రమేఘ్వాల్ మరణ ఘటననే నిదర్శనమని,స్వాతంత్ర్యం వచ్చి డెబ్భై ఐదు సంవత్సరాలు అవుతున్నా ఎందుకు కులవివక్షతను,అంటరాని తనాన్ని నిర్మూలనకు ఇప్పటి వరకు ఏ ప్రబుత్వం ప్రయత్నం చేయట్లేదన్నారు.భారతీయులందరూ ఒకటే జాతి అని మాట్లాడేవారికి భారతీయుడైన ఇంద్రమేఘ్వాల్ కూడా భారతీయుడే కదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎఐస్ఎ మధుకృష్ణ,భీమ్ ఆర్మీ నాయకులు దినాకర్,విజయ్,శివరాముడు,తార్ నాథ్,మధుశేఖర్,నాగార్జున, సుంకన్న,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణిల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డ్యూటీ డాక్టర్లపై చర్యలు తీసుకొవాలి

ప్రభుత్వ వైద్యశాల నందు ధర్నా చేస్తున్న సిపిఐ నాయకులు

ఎమ్మిగనూరు ఆగష్టు17 ప్రభాతవార్త: ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్న మాచాని గంగప్ప ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణిల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డ్యూటీ డాక్టర్లపై చర్యలు తీసుకొవాలని కోరుతూ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పంపన్నగౌడ్, పట్టణ కార్యదర్శి రంగన్న అధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి పేద బడుగు,బలహీన వర్గాల గర్భిణిలు కాన్పుల కోసం ఎక్కువగా రావడం జరుగుతుందని, కానీ డ్యూటీ డాక్టర్ల గర్భిణిల విషయంలో అశ్రద్ధ వహిస్తూ మధ్యలోనే కాన్పులు చెయ్యకుండా వదిలేయడం జరుగుతుందన్నారు. గురువారం రోజున పూజ అనే గర్భిని కాన్పుకోసం ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే డ్యూటీ డాక్టర్ గా ఉన్న ఫాతిమా కాన్పుకు ప్రయత్న చేసి మధ్యలోనే వదిలేసి, ఇప్పుడు సిజరియన్ చేయను అని చెప్పి వెళ్లిపోవడం జరిగిందని, ఆ గర్భిణి దిక్కుతోచని పరిస్థితిలో ఏమి చెయ్యలేక పట్టణంలో ఉన్న శిల్పా నర్సింగ్ హోం కు వెళ్లి వేల రూపాయలు ధారపోసి కాన్పు చేయించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ విధంగా వ్యవహరించడం వల్ల ప్రభుత్వ హస్పిటల్ వైద్యంపై ప్రజల్లో నమ్మకం పోతుందని, అలాంటప్పుడు పేద గర్భిణిలు ప్రభుత్వ హస్పిటల్ వైద్యంపై నమ్మకం లేక ప్రైవేట్ నర్సింగ్ హోంలకు వెళ్లి గర్భిణీలు కడుపులు కోయించుకొని వేలాది రూపాయలు ఖర్చులు చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గర్భిణీల విషయంలో డ్యూటీ డాక్టర్లు నిర్లక్ష్యం చేయకుండా ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్యం, కాన్పులు చేయాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న 16 వైద్యుల పోస్టులు భర్తీ చేయాలని, హస్పటల్లో రోగులకు సరైన సదుపాయాలు కల్పించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో భాస్కర్ యాదవ్, బాలరాజు, సమీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

-ప్రముఖ చిత్రకారుడు ఫోటోగ్రాఫర్ రామసుబ్బయ్యకు పురస్కారం

ఫోటోగ్రాఫర్ రామసుబ్బయ్యను సన్మానిస్తున్న దృశ్యం

నంద్యాల హాస్పటల్, ఆగష్టు 19, ప్రభాతవార్తః నంద్యాల లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చంద్రమోహన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐఎంఎ రాష్ట్ర ప్రసిడెంట్ ఎలెక్టు డా.రవికృష్ణ, లయన్స్‌క్లబ్ ప్రాంతీయ చైర్మన్ కౌట్టి చంద్రశేఖర్ సారధ్యంలో జరిగిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ ఫోటో గ్రాఫర్ రామసుబ్బయ్య బ్లాక్ అండ్ వైట్ ఫోటోల కాలం నుంచి కలర్‌ఫోటోల దశలవరకు కూడ ఫోటోగ్రాఫర్‌గా పట్టణంలో 4 దశబ్దాలకు పైగా సేవలు అందించారని, ప్లేక్సీ లకు, పూర్వం పట్టణంలోని పలు సంస్థలకు, సమావేశాలకు బ్యానర్లను పెయింటింగ్‌చేసి ఇచ్చేవారని మంచిచిత్రకారుడిగా కుంచెతో అనేక అద్భుతమైన చిత్రకారుడని కొనియాడారు. ఈసందర్భంగా రామసుబ్బయ్యను లయన్స్‌క్లబ్, కళారాధన జ్ఞాపికలు, పూలమాలతో సత్కరించి అభినందించారు. రామసుబ్బయ్య మాట్లాడుతూ మొబైల్‌ఫోన్లు, కెమెరాలు వచ్చాక ఫోటోగ్రాఫర్ల అవసరం తీరిపోయిందని కేవలం వివాహాలకు, పెద్ద కార్యక్రమాలకు మాత్రమే ఫోటోగ్రాఫర్లను వినియోగిస్తున్నారని ఫోటో గ్రాఫర్లు కూడ తమవృత్తినైపుణ్యాలను పెంచుకొని అధునిక విధానాలతో కాలానుగుణంగా మార్పుచెందాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు బాబురావు, కన్నయ్య, ఇమ్మడి రామకృష్ణ, యుసుఫ్, నాగరాజు, కళారాధన, కార్యానిర్వాహణ కార్యదర్శి ఎస్ఆర్ఎస్ ప్రసాద్, సీనియర్ లయన్స్‌క్లబ్ సభ్యులు శ్రీకాంత్, ఎంపివి రమణయ్య, లయన్స్‌క్లబ్ ప్రాంతీయ చైర్మన్ కౌట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

లూయిస్ డాగ్యురే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఫోటోగ్రాఫర్లు

కోడుమూరు,ఆగస్టు 19,ప్రభాతవార్త : ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను మండల ఫోటోగ్రార్లు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.పట్టణంలోని అపర్ణ కేబుల్ టీవీ నెట్ వర్క్ సెంటర్ నందు వారు ఈ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు.ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు దీప్తి రాజు మాట్లాడుతూ భూత,భవిష్యత్,వర్తమానాలకు ఫోటోలు జా ్ఞపకాలన్నారు.అయితే ఎంతో చిరుస్మరణీయమైన ఈ వృత్తిని ఎంచుకుని జీవనం సాగిస్తున్న ఫోటో గ్రాఫర్‌లకు ప్రభుత్వపరంగా ఎలాంటి ఆదరణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వృత్తిని ఎంచుకుని బతుకీడుస్తున్న ఫోటోగ్రాఫర్లు నేడు కుటుంబాలను కూడా పోషించలేని దుస్థితిలో దుర్భర జీవితాలను గడుపుతున్నారని పేర్కొంటూ ఫోటోగ్రాఫర్‌లను ఆదుకునేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయాలని రాజు కోరారు.కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్‌నాయకులు కార్తికేయరాజు, నాగేష్, నర్సప్ప, విజయ్, బాష, కలామ్ తదితరులు పాల్గొన్నారు.

మహానంధీశ్వరుని సన్నిధిలో ప్రముఖుల పూజలు

మహానంది, ఆగష్టు 19, ప్రభాతవార్తః ప్రముఖ శైవక్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం నంద్యాల జిల్లా కోర్టు నా ్యయమూర్తి పి అరుణ, గిద్దలూరు బిఎఫ్ఓ సతీష్‌రెడ్డి సతీసమేతంగా వచా ్చరు. ఆలయ దర్శనానికి వారికి ఆలయ అధికారులు సా ్వగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవారిని దర్శించుకొని ప్రతే ్యక పూజలు నిర్వహించారు. అలంకారమండపంలో వేదపండితుల ఆశీర్వచనం స్వామివారి ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట మహానంది ఎస్ఐ నాగార్జున్‌రెడ్డి, ఫారెస్టు డిఆర్వో సుబ్బయ్య, ఎఫ్‌బిఓ ప్రతాప్ తదితరులున్నారు.

అంగరంగావైభవం శ్రీకృష్ణాష్టమి వేడుకలు

శ్రీకృష్ణాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమె ్మలే ్య శిల్పా

నంద్యాల రూరల్, ఆగష్టు 19, ప్రభాతవార్తః నంద్యాల మండలంలోని క్రాంతినగర్, పట్టణంలోని శ్రీకృష్ణ ఆలయాల్లో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. మండలంలోని కాంతినగర్‌లో ఉన్న శ్రీకృష్ణాలయంలో ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి ప్రతే ్యక పూజలను నిర్వహించారు. శ్రీకృష్ణభగవానుడు అవతరించిన పర్వదినం శ్రీకృష్ణాష్టమని అందరి జీవితాల్లో అడ్డంకులు తొలగించి సుఖసంతోషాలతో నింపాలని ఎమ్మెల్యే అన్నారు. ఉదయాన్నే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేదపం డితులు శ్రీకృష్ణదేవాలయాల్లో పురాణం, భగవద్గీత పారాయణం నిర్వహించారు. శ్రీకృష్ణకు అత్యంత ఇష్టమైన అటుకులతో తయారుచేసిన నైవేద్యాన్ని సా ్వమివారికి సమర్పించారు. అలాగే భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం కూడ ఏర్పాటు చేశారు. అలాగే హుండికొట్టె కార్యక్రమాన్ని కూడ ఏర్పాటు చేశారు. పలుసాంస్కృతిక కార్యక్రమాలతో పాటు చెక్కభజనలు ఏర్పాటు చేసి పలువురు అకర్శించేవిధంగా ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో పార్థసారధి యదవ్, సాయికృష్ణయాదవ్, సుబ్రమణ్యయాదవ్, రోటరీస్కూల్ కరస్పాండెంట్ బివి సుబ్బయ్య, బోధనం చంద్రశేఖర్, విజయశేఖర్, సుబ్బయ్య, చంద్రశేఖర్, మిట్నాల మణిమోహన్‌రెడ్డి, శ్రీనివాసయాదవ్, రామసుబ్బారెడ్డి, సత్యనారాయణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు ద్వార ప్రభుత్వ పాఠశాలలకు మహార్థశ - జడ్‌పిటిసి ఏరూరు శేఖర్

భూమిపూజ చేస్తున్న జడ్‌పిటిసి,ఎంపిపి

ఆలూరు రూరల్,ఆగస్టు 19,ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు-నేడు పథకం ద్వార ప్రభుత్వ పాఠశాలలకు మహార్థశ కల్పించారని జడ్‌పిటిసి ఏరూరు శేఖర్, ఎంపిపి బూర్ల సుభాషిణిలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కమ్మరచేడు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నాడు-నేడు పథకం ద్వార రెండవ విడతలో ఎన్నికైన సందర్భంగా పాఠశాలలో భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ మూడేళ్ల సుపరిపాలనలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా నాడు-నేడు పథకం ద్వార శ్రీకారం చుట్టారన్నారు. అలాగే విద్యార్థులకు అమ్మఒడి,జగనన్న విద్యాకానుక,విద్యాదీవెన అందచేస్తున్న ఘనత సిఎం జగన్‌కే దక్కిందన్నారు. విద్యార్థులు కూడ కష్టపడి కాకుండ ఇష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు మల్లికార్జునరెడ్డి,ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పూర్తిస్థాయి

సమావేశంలో మాట్లాడుతున్న జనసేన ఇంచార్జ్ మల్లప్ప

పరిష్కారమే జనసేన లక్ష్యం

ఆదోని,ఆగస్టు 19,ప్రభాతవార్త : ప్రజా సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించడమే జనసేన పార్టీ లక్ష్యమని ఆదోని నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్ ్జ మల్లప్ప తెలిపారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనవాణి కార్యక్రమాన్ని చేపడుతున్నారన్నారు. ఈ నెల 21న తిరుపతిలోని జిఆర్ కన్వెన్షన్ హాలులో జనవాని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ఇందులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పవన్ దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. రాయలసీమ స్థాయిలో నిర్వహించే జనవాణి కార్యక్రమానికి కర్నూలు,కడప,చిత్తూరు,అనంతపురం,నెల్లూరు ఉమ్మడి జిల్లాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను విన్నవించేందుకు పవన్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు రేణువర్మ,చిరుత రాజశేఖర్,చంద్రశేఖర్,ఎన్ రాజశేఖర్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల కు సముచిత స్థానం కల్పిస్తాం -నారాలోకేష్

- బీసీలే పార్టీకి వెన్నెముకలాంటి వారు - 2024లో అధికారంలోకి రావడం కోసం కృషి చేయాలని నారా లోకేష్ పిలుపు

**గోనెగండ్ల ఆగస్టు